నాణ్యమైన వస్తువులకే పెద్దపీట

జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సదస్సులో వక్తలు

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ సిల్వర్‌జూబ్లీ సెమినార్ హాలులో శనివారం డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్‌ప్యూనర్‌షిప్ విభాగ అధిపతి డా. శ్రీదేవి ఆధ్వర్యంలో ఒక రోజు సదస్సు జరిగింది. ఈ సదస్సును యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో ఇప్పుడు అనేక మార్పులు వస్తున్న తరుణంలో కొనుగోలుదారుడు తను కొనుగోలు చేసే వస్తువు నాణ్యమైనదే కావాలని కోరుకుంటున్నారన్నారు. డబ్బుకు తగ్గ వస్తువు తన చేతికి వచ్చిన తరువాత తానే మౌత్ ప్రమోట్ చేసే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిందన్నారు. శాంత బయోటిక్ అధినేత డా. వర ప్రసాద్ రెడ్డి 35 సంవత్సరాల క్రితం ఎంతో శ్రమపడి ఎటువంటి సౌకర్యాలు లేని ఆ సమయంలో అవమానాలు భరించి చివరకు అత్యంత విలువైన వ్యాక్సిన్ తయారు చేశారన్నారు. బ్యాంకు వారు పెట్టుబడికి ముందుకు రాకపోవటంతో, ఆయన తన విజన్‌ను ముందుకు తీసుకుపోవాలన్న సంకల్పం ముందు ఏది ఆగలేదన్నారు. ఆలీప్ సంస్థ ఉపాధ్యక్షురాలు డా. జ్యోతి కొత్తగా వ్యాపారం చేసే వారికి ఆలీప్ శిక్షణ ఇస్తుందన్నారు. దాదాపు 40 వేల మంది పనిచేస్తున్నారన్నారు. జూట్ బ్యాగ్ తయారీలో ఇతర వస్తువుల తయారు చేయటంతో అనుభవం ఉన్నవారితో శిక్షణ ఇప్పిస్తారన్నారు. మహిళలకు మెలకువలు నేర్పి వారిని వ్యాపార రంగంలో నిలబడేలా చేస్తున్నామన్నారు. ప్రగతి నగర్‌లోని ఆలీప్ సంస్థలో ప్రస్తుతం టీ కప్పు నుంచి అనేక వస్తువుల తయారు చేయటం జరుగుతోందన్నారు. యూనివర్సిటి రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికి ఉద్యోగ అవకాశం దొరకడం నేటి పరిస్థితిలో చాలా కష్టమని, యువత నిరుత్సాహ పడకుండా కొత్త ఆలోచనతో వ్యాపార రంగాన్ని ఎంచుకొని ఇతరులకు ఉపాధి కల్పించవచ్చన్నారు. డైరెక్టర్ డా. ఆర్. శ్రీదేవి మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను నిర్వహించటం వల్ల ఒకరి ఆలోచన మరొకరు పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. వ్యాపారాభివృద్ధికి ఇలాంటి సదస్సులు ఎంతగానో కొత్తగా వ్యాపార రంగంలోకి వచ్చే వారికి ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, బ్యాంక్ మేనేజర్, చిన్న తరహా పరిశ్రమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మలబార్‌లో 'వడ్డాణం ఉత్సవం'



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో 'వడ్డాణం ఉత్సవం' ప్రారంభమైంది. ఈ ఉత్సవంలో సంప్రదాయ, ఆధునికత సమ్మేళనంగా సరికొత్త డిజైన్లలో ప్లెయిన్, జాతి రత్నాలు, అనకట్ వజ్రాలతో పొదిగిన, హెరిటేజ్ డిజైన్లను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 18వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా వినియోగదారులకు వివిధ ప్రత్యేక ఆఫర్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

మహిళలకు సర్టిఫికెట్ల అందజేత



మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న కార్పొరేటర్

మోతీనగర్: ఖార్డు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా కుట్టుమిషన్, కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం మూసాపేట కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణతో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. మూసాపేట డివిజన్ అవంతినగర్ తోట కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తుకారాం, సత్యనారాయణ, అబ్బులు పాల్గొన్నారు.

పురపాలికలకు మహర్దశ

ఓఆర్‌ఆర్ లోపలి పంచాయతీల్లోనూ అభివృద్ధి

- 13 నియోజకవర్గాల్లో 45,500 ఇందిరమ్మ ఇళ్లకు నిధులు
- అభయహస్తం, సంక్షేమం, విద్యా, వైద్య రంగాలకు నిధుల పెంపు
- పంట సాగు చేయని భూములకు రైతుబంధు రద్దుకు యోచన..!
- బడ్జెట్ నిధుల కేటాయింపుపై నగర శివారు ప్రజల్లో ఆశలు



సాక్షి, మేడ్చల్ జిల్లా: బడ్జెట్‌లో వివిధ రంగాలకు నిధుల కేటాయింపులు నగర శివారు ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అభయ హస్తం పథకంలోని ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్ల కేటాంపులను పరిశీలిస్తే.. నగర శివారుల్లో అర్హులైన వారందరిలో ఆశలు చిగురిస్తున్నాయి. మేడ్చల్ జిల్లాలో అభయ హస్తం పథకానికి సంబంధించిన దరఖాస్తులు 7.24 లక్షలు రాగా, ఇందులో 13 పురపాలక సంఘాలు, 61 గ్రామ పంచాయతీలకు సంబంధించిన దరఖాస్తులు 2.29 లక్షలు ఉన్నాయి. జిల్లాలో 14.73 లక్షల గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉండగా, ఆహార భద్రతా కార్డులు మాత్రం 5.23 లక్షలు ఉన్నాయి. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులను పరిశీలిస్తే.. వీరందరికీ గృహలక్ష్మీ కింద ఉచిత విద్యుత్తు పంపిణీ పథకం వర్తించే అవకాశముందని సంబంధిత అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి కూడా దాదాపు ఐదు లక్షల కుటుంబాలు రూ.500లకే గ్యాస్ కనెక్షన్ లబ్ధి పొందగలరని వెల్లడిస్తున్నారు.

శివారుల్లో 45,500 ఇళ్లకు మోక్షం..

సొంత స్థలం ఉన్నవారు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందజేసే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించగా, శివారుల్లోని మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో సొంత స్థలమున్న 45,500 మంది నిరుపేదలు ఇళ్లు కట్టుకోవడానికి అవకాశం లభించినట్లయ్యింది. ఇందులో భాగంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 17,500 మంది నిరుపేదలకు లబ్ధి చేకూరనుంది.

నగరానికి సమాంతరంగా శివారుల్లో అభివృద్ధి

మహానగరానికి సమాంతరంగా శివారుల్లోని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల సమగ్రాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల శివారు పురపాలికలు, పంచాయతీలతో పాటు ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు మధ్య ఉన్న ప్రాంతాన్ని అర్బన్ ఏరియా గుర్తించి అభివృద్ధి చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీంతో నగర శివారుల్లో 29 పురపాలికలతోపాటు 619 గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టనున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో రెండు జిల్లాలోని పురపాలక సంఘాలు, సెమీ అర్బన్, పట్టణాలుగా మారిన జీపీల్లో కనీస సమస్యలకు శాశ్వత పరిష్కారం, ఏకీకృత విధానంతోపాటు విద్య, వైద్య రంగాల అభివృద్ధి వంటి విషయాలపై సమగ్ర ప్రాజెక్టు రూపకల్పన జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రెండు జిల్లాల పరిధిలో సమగ్రాభివృద్ధిపై నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత కలెక్టర్లకు సూచించినట్లు తెలుస్తోంది.

పంటసాగు భూములకే రైతుబంధు

బడ్జెట్ ప్రతిపాదనల సందర్భంగా రైతుబంధు పథకంపై ప్రభుత్వం ప్రస్తావించిన తీరును పరిశీలిస్తే.. పంట సాగు చేయని వ్యవసాయ భూములకు పంట పెట్టుబడి సాయం రైతు బంధు రద్దు చేసే యోచన ఉన్నట్లు తెలుస్తోంది. భూస్వామ్య రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములకు కూడా రైతుబంధు సాయం అందుతున్నట్లు భావిస్తోంది. అందులో భాగంగా పంటసాగు భూములపై సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం జిల్లాల అధికార యంత్రాంగాన్ని కోరినట్లు సమాచారం. మేడ్చల్ జిల్లాలోని 48,072 మంది రైతులకు 79,843 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా.. పెట్టుబడి సాయం కింద 6 నెలలకు ఒకసారి 35,596 మంది రైతులకు రూ.33.10 కోట్లు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో వాస్తవంగా 25,480 ఎకరాల్లో మాత్రమే పంట సాగవుతున్నట్లు వ్యవసాయ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

సంక్షేమ రంగం, గ్రామీణ అభివృద్ధికి కూడా..

సంక్షేమ రంగాలతో పాటు గ్రామీణ అభివృద్ధికి గతం కంటే ఎక్కువ నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. గ్రామీణ అభివృద్ధికి గతంలో రూ.31 వేల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో రూ.40 వేల కోట్లు కేటాయించటం.. గ్రామాల అభివృద్ధికి సూచికగా పేర్కొంటున్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ రంగాలకు గతంలో రూ.33 వేల కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.44 వేల కోట్లు కేటాయించారు. దీంతో సంక్షేమ రంగాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

కూకట్‌పల్లి: రవాణారంగ కార్మికుల దేశవ్యాప్త సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం శంకర్ పేర్కొన్నారు. శనివారం జేఎన్‌టియు ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి ఆయన బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకుడు బి రాములు, ఆటో యూనియన్ జిల్లా నాయకుడు సుధాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యవసాయ కార్మిక రవాణా రంగ, ఇతర రంగాల కార్మికుల వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులపై మోయలేని భారం మోపిందన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మహేష్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు శివశేఖర్, ప్రభాకర్, బాబురావు, శివమురళి, శివయ్య, సురేష్, ఎండి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి తదితరులు

ఆల్విన్‌కాలనీ: ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను వినియోగించుకొని లబ్ధిపొందాలని విద్యుత్ అధికారి ఏడీ శంకరయ్య, పాపిరెడ్డినగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం శనివారం కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ వీరాంజనేయ శివాలయంలో మీటర్ నెంబర్‌కు ఫోన్ అనుసంధానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బస్తీవాసులు పాల్గొని మీటర్‌కు ఆధార్, తెల్ల రేషన్ కార్డు నెంబర్‌తో మొబైల్ ఫోన్ నెంబర్‌కు అనుసంధానం చేసుకున్నారు. అనుసంధానం చేసుకొని వారు విద్యుత్ సిబ్బందికి సహకరించి ఫోన్ నెంబర్ లింక్ చేసుకొని 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా పొందవచ్చని సూచించారు. ఏఈ శరత్‌బాబు, బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంతరెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్ పాల్గొన్నారు.

గ్రీన్ జోన్ ప్రాంతంలో మాత్రమే విక్రయాలు చేసుకోవాలి



అధికారులతో కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: వీధి వ్యాపారులు అధికారులు సూచించిన గ్రీన్ జోన్ ప్రాంతంలోనే వ్యాపారాలను చేసుకోవాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఉండే గ్రీన్ జోన్ ప్రాంతాలను డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్య, డిప్యూటీ సిటీ ప్లానర్ సుస్మిత, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ సిఐ వెంకట్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమేష్, ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేన్, సంబంధిత అధికారులతో కలిసి శనివారం స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. వీధి వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్కరు వారికి అధికారులు కేటాయించిన ప్రాంతంలో మాత్రమే వ్యాపారాన్ని నిర్వహించుకోవాలని, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వటం జరుగుతుందన్నారు. వీధి వ్యాపారం చేసుకునే వారు, విక్రయదారులు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేదించి, క్లాత్, ప్లాస్టిక్ రహిత సంచులను మాత్రమే వాడాలని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాదచారి రోడ్డు దాటేదెలా?



రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతున్న పాదచారులు..

రంగారెడ్డినగర్: పాదాచారులు సురక్షితంగా రోడ్లు దాటేందుకు పలు ప్రధాన రోడ్ల వెంబడి రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పెలియన్ సిగ్నల్స్ మూణ్నాళ్ల ముచ్చటగానే మారుతున్నాయి.. చాలా ప్రాంతాల్లో సిగ్నల్స్ పని చేయకపోవడంతో రోడ్లు దాటేందుకు పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ రాష్ట్ర రహదారిలోని ఐడీపీఎల్ నుండి సూరారం వరకు పలు ప్రాంతాల్లో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పెలియన్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అయితే చింతల్ ప్రధాన రోడ్డులోని హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న పెలియన్ సిగ్నల్స్ పని చేయడం లేదు. అసలు నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డును దాటేందుకు పాదాచారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెలియన్ సిగ్నల్స్ పని చేసేలా మరమ్మతులు నిర్వహించి పాదాచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

WORLD MARRIAGE DAY
చేనేత హస్తకళా ప్రదర్శన
SUMMER SPECIAL OFFER
కలర్‌ఫుల్ ఎగ్జిబిషన్
నమ్మకమైన మా సంస్థ నుండి నమ్మకమైన ధరలు, నాణ్యమైన వస్త్రాలు
కళాసిల్క్
HANDLOOM INDIA
All Debit /Credit Cards Accepted
Time : 10.30 AM to 9.30 PM
7 DAYS ONLY
SRI KOLAN NARAYANA REDDY GARDENS (FUNCTION HALL)
NIZAMPET ROAD, NIZAMPET, KUKATPALLY.

కూకట్‌పల్లిలో శ్రీలీల సందడి





కూకట్‌పల్లి: షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో సినీ నటి శ్రీలీల శనివారం సందడి చేశారు. వివేకానందనగర్ డివిజన్ ఏఎస్‌రాజు నగర్ కాలనీలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఆమె ప్రారంభించగా.. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం షాపింగ్ మాల్‌లోని చీరలను శ్రీలీల పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. సీఎంఆర్ షాపింగ్ మాల్ వస్త్ర, స్వర్ణ ఆభరణాలకు నిలయమన్నారు. అదే విధంగా 30 గ్రాములు బంగారు ఆభరణాల కొనుగోలుపై తరుగు 50 శాతం ఫ్లాట్ అవకాశం ఉందన్నారు.

ఇద్దరు వాహన దొంగల అరెస్ట్



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

మూసాపేట: ద్విచక్ర వాహనాలు, ఆటోల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం మెదక్‌జిల్లా, శంకరంపేటకు చెందిన కొంపల్లి ప్రసాద్ (32) యల్లమ్మబండలో ఉంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. బెల్లంపల్లి గిరిబాబు (36) యల్లమ్మబండలో ఉంటూ లేబర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరు కలిసి బైక్‌లు, ఆటోలు దొంగతనం చేస్తున్నారు. వీరిపై గతంలో హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో పలు కేసులు నమోదయ్యాయి. ఇటీవలే జైలు నుంచి విడుదలై తిరిగి దొంగతనాలు చేస్తుండటంతో పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని వీరివద్ద నుంచి మూడు బైక్‌లు, ఒక ఆటో స్వాధీనం చేసుకుని వీరిని రిమాండ్‌కు తరలించారు.

బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి కృషి




గచ్చిబౌలి: బొటానికల్ గార్డెన్ చుట్టూ ఫుట్‌పాత్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, టీఎస్ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేబీఆర్ పార్క్ మాదిరిగా బొటానికల్ గార్డెన్‌కు రెండు వైపులా ఫుట్‌పాత్‌ను అభివృద్ధి చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ప్రధాన రహదారి వెంట గేటు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని, గార్డెన్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు. రోజురోజుకు వాకర్స్ సంఖ్య పెరుగుతుందని, సమీప కాలనీల నుంచి వాకర్స్ వచ్చే విధంగా కేబీఆర్ పార్క్ మాదిరిగా అభివృద్ధి చేస్తే పార్కింగ్ సమస్య ఉండదని తెలిపారు.

హెచ్‌సీయూ ప్రొ.వెంకట్‌రావు ఉద్యోగ విరమణ సభ

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి వెంకట్‌రావు పదవీవిరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. హెచ్‌సీయూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజే రావు, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ జ్యోతిర్మయిశర్మలు వెంకట్‌రావును ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ, పరిశోధక విద్యార్థులు ఆయనను పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే లెక్చర్ హాల్‌లో ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించారు.ఇందులో దేశవ్యాప్తంగా పలు ఉన్నత విద్యాసంస్థలకు చెందిన 60 మంది పరిశోధక విద్యార్థులు జీవావరణశాస్త్రం, వ్యవసాయం, ఆరోగ్యం, శ్రేయస్సు, పట్టణీకరణ, గిరిజన అభివృద్ధి, దేశీయ పరిజ్ఞానం, విద్య వంటి విభిన్న రంగాలపై తమ పరిశోధనా అంశాలతో కూడిన ప్రదర్శనను నిర్వహించారు.

అన్ని రంగాలను అభివృద్ధి పరిచే విధంగా బడ్జెట్



పీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి: డిప్యూటి సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ఉందని పీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం కొనియాడారు. గత ప్రభుత్వం కొన్ని విషయాల్లో అవలంభించాలన్న తీరుగా కాకుండా కేవలం ఆడంబరాలకు, హంగులకు, ఆర్భాటాలకు పోయి అనేక రకాలుగా బడ్జెట్‌ని తప్పుదారి పట్టించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా విషయంలో కేవలం ప్రజల శ్రేయస్సు కోసం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా బడ్జెట్‌ను రూపొందించిందని, ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో కొత్త శకానికి నాంది పలికిందన్నారు.



Wanted

■ అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటి Age: 25 years - 45 yrs ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం+ESIC+PF కలవు. ✆ 91000 28528 [G-1436]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ కుషాయగూడ ఏరియాలో 12 గం. డ్యూటీ చేయుటకు Only Male సెక్యూరిటీ గార్డులు కావలెను. PF, ESI, GST లతో జీ: 15,000/- వ॥ 50 సం॥ లోపు, Q: Min. 10th ✆ 97053 59007 [B-782179]

■ కనీసం 15 సంవత్సరాలు డ్రైవింగ్ లో అనుభవం కలిగి (డ్రైవింగ్ లైసెన్స్) Benz/BMW/Audi కార్లు నడుపుటకు డ్రైవర్లు కావలెను. గచ్చిబౌలి, మణికొండ, నార్సింగ్, నానక్‌రామ్‌గుడా, షేక్ పెట్ పరిసరప్రాంతాల వారికి ప్రాధాన్యత ఆసక్తి గల వారు ఉ. 9.30 గం॥ నుండి 6 గం॥ లోపు సంప్ర: 040-27150282, 27173663, 8179987124 [H-787986]

■ రాంకీ ఫౌండేషన్ (NGO) TI ప్రాజెక్ట్ లో పని చేయుటకు మహిళ ఫీల్డ్ వర్కర్స్ కావలెను. జీ: 10,500+TA, అర్హత: 10th, ఇంటర్ పాస్. ఫోన్: 9000773178. E-mail: rfti@ramky.com [H-787891]

■ సాయిలీల ఆర్ట్స్ నందు ఫ్లెక్స్ ప్రింటింగ్ డిజైనర్స్ జీ. 15k-20k & ఆపరేటర్స్, అకౌంటెంట్ జీ. 10k-15k అర్జెంట్‌గా కావలెను. డా॥ ఎ.ఎస్ రావునగర్. ఫోన్: 9989827166. [H-788140]

■ 24 గంటలు ఇంట్లో ఉంటూ వంట పని లేదా బేబీకేర్ చేయుటకు ఏ బాదరాబందీ లేని మహిళలు కావలెను. జీతం: 18000/-, భోజనం+వసతి. ఫోన్: 7801022363. [HA-801525]

■ అన్నపూర్ణ హోమ్ కేర్‌లో వృద్ధులకు, పేషెంట్లకు చూసుకొనుటకు ఆయాలు, కేర్ టేకర్స్ స్త్రీ/పురుషులు, & నర్సులు ANM, GNM కావలెను. ఫ్రీ వసతి+భోజనము, జీతం: 15000/- To 30000/-. ఫోన్: 9390427694. [H-788066]

■ పూజిత హోంకేర్: పేషెంట్లు, బేబీకేర్, ఇంటి / వంట పని చేయుటకు స్త్రీలు, పురుషులు, కేర్ టేకర్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ, జీతం: 15-20 వేలు. ఫోన్: 8801821210. [H-793583]

WALK-IN-INTERVIEW
Applicatons are invited from the interested candidates for the following posts under Production department. Eligible and willing candidates for the walk-in-interview report on 18-02-2024 at 11 am to 4 pm at our company.
Department : Production
Skill : Distillation Column Operators
Experience : 01 to 04 years
Qualification : B.Sc & Intermediate
Skill : GC Operators
Experience : 01 to 03 years
Qualification : B.Sc
Interested candidates with past experience may appear for interview in person with relevant credentials and recent photographs.
Location at: M/s. Vardhaman Solvents and Chemicals Pvt. Ltd., Plot # 115, 116 & 124, 125 Phase II, Industrial Development Area, Pashamylaram, Patancheru, Sangareddy. Contact: 9381346117 & 9849844942

■ వర్కింగ్ పార్ట్‌నర్ ఆఫీస్ కొరకు నమ్మకమైన (Female) లేడీ టెలి కాలర్స్ కావలెను. వయస్సు 20 to 40 సం॥ టైమ్ 10am to 7pm అమీర్‌పేట్ & యూసఫ్‌గూడ. సంప్ర: 7730020742. [H-787968]

■ మెహిదీపట్నం దగ్గర - అత్తాపూర్ రోడ్డు, జ్యోతి నగర్ పిల్లర్ నెం. 87-88 నందు ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. రూమ్ ఇవ్వబడును. ఫోన్:9885890222/8008885795. [HA-1194]

■ హైదరాబాద్‌లో పని చేయుటకు వంటవాళ్ళు,పిల్లలను చూసుకోవడానికి అర్జెంటుగా స్త్రీలు కావలెను 9 to 6 & 24 గం॥ కొరకు కావలెను. సంప్ర: 9985159897. [H-787924]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-801584]

■ SST Food Plaza తట్టిఅన్నారం (నాగోల్ - బండ్లగూడ) నందు పనిచేయుటకు స్టోవర్/ సూపర్వైజర్స్, క్యాషియర్స్ (M/F) & కర్రీ మాస్టర్స్ కావలెను. ఫ్రీ భోజనం+వసతి కలదు. ఫోన్: 9133776789 & 7997666888. [H-801470]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ Wanted Commercial Vehicle Driver For Ashok Leyland in Shamirpet, Turkapally. Contact Number: 9618089998. [HA-5783]

■ Wanted Experienced B.com/ M.com Candidates for Accounts office at Jeedimetla. PH: 9848204466, mail resumes to ymreddy77@gmail.com [HA-2690]

■ Urgently Require Well Experienced Collection Executive for a large commercial Complex at Secunderabad Walk in Interview on 7th Feb 24 at 1pm at CTC Welfare Association, Park Line, Paradise Secunderabad Call: 7893564581. [H-787970]

■ Wanted Drivers & (Supervisor Work in Uppal) Q.Min. Degree, Freshers 15k + Drivers Q: SSC, Heavy License. Sly: 20k+Inc Drivers Exp 1yr. PH: 9493994748, 8096538381. [HA-13044]

■ Wanted Microbiologist, Blow Molding & Other Technicians For Water Plant At Shamirpet. PH: 9618089998. [HA-5784]

■ OAK Leaf High School, Mallampet, Dundigal,Gandimaisamma(M)Exp.(All Subjects)M/F,PET's,ఫ్లోర్‌ఇంచార్జెస్,PRO's, Mktg, Exe.కావలెను.9666213335, 8886777467. [T-3057]

■ Wanted Full Time Consultants Cardiologist, Pediatrician, Neonatologist, Gynecologist, Duty Medical Officers Nursing Staff and PRO, For Dhruva Hospitals, Hyderabad. PH: 7396644690 [HA-675]

■ Wanted Female Receptionist, Male HR Manager For Dental Clinic in Kukatpally, Hyderabad. Contact: 9494616262. [HA-14984]

■ Reputed Kotak Hiring Retired & VRS (Bankers & Govt), Homemakers, Professionals, Business People For Fixed Salary + Inc. Shekar Ph: 9948740619 [HA-13036]

■ Wanted Experienced Marketing Executive And Marketing Manager For Corrugated Boxes Sales. Contact: 9866334455. [H-801658]

FACULTY TEACHERS

■ A Well Reputed School In Nagole Requires Preprimary, Primary & MID - School Teachers For All Subjects. For Queries: 9100022230/31 [H-1241973]

■ Wanted Teachers Primary All Subjects Higher Biology Physics Chemistry English Social Reputed School in Ramanthapur We want full time teachers Ph:8498088747/6300961342 [HA-5777]

■ Wanted Lady School Assistants Inter or Degree English Medium LKG to VII Sterling Model School, Medchal Road, Kallkal. PH: 8019130160. [HA-31033]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు | జోన్ సెంటర్స్
క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహిదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462
9705444132